

6

నిర్మల్‌లో కోతుల

# బెడదకు ఇక చెక్

- అడవిలోకి తరలింపు కార్యక్రమానికి శ్రీకారం
- పట్టణ ప్రజల వినతి మేరకు చర్యలు
- హామీని నిలబెట్టుకున్న బల్దియా వైస్ చైర్మన్
- అడవుల్లో వదిలిపెట్టే ప్రక్రియ ప్రారంభం


ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం । 21 ఏప్రిల్ 2026 । ■ 14 పేజీలు


- అధికారిక స్మరణం.. అడవి బిడ్డల సంబురం..
- అడవి బిడ్డల అమరుల త్యాగలకు అంజలి..
- ఇంద్రవెల్లిలో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం..
- స్వేచ్ఛాయుత వాతావరణంలో అశ్రుతర్పణం..
- దశాబ్దాల తర్వాత అధికారింగా ఇంద్రవెల్లి అమరులకు నివాళులు
- సంప్రదాయ పూజలతో అమరులను స్మరించుకున్న ఆదివాసీలు
- అమరవీరుల కుటుంబాలకు భరోసా ■ విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి
- స్మృతివనం అభివృద్ధికి రూ. 15 లక్షల కేటాయింపు
- గిరిజనులకు మెరుగైన వసతులు కల్పిస్తామన్న ప్రజాప్రతినిధులు..
- సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ, అటవీ శాఖలతో ప్రణాళిక
- 'జల్.. జంగల్.. జమీన్..' అంటూ హక్కుల కోసం అసువులు బాసిన అడవి బిడ్డల పోరాటం సదా స్ఫూర్తిదాయకం..
- కాళేశ్వరం నుంచి ప్రత్యేక సందేశం పంపిన సీఎం రేవంత్ రెడ్డి

■ ఇంద్రవెల్లి నుంచి ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**ఇంద్రవెల్లి చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం ఆవిష్కృతమైంది. సుదీర్ఘకాలపు నిరీక్షణ, గతానుభవాల చేదు జ్ఞాపకాలకు స్వస్తి పలుకుతూ, నాలుగున్నర దశాబ్దాల క్రితం హక్కుల కోసం, దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన అమరవీరుల స్మృతి చిహ్నం వద్ద సోమవారం అపూర్వ దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా, ఎలాంటి ఆంక్షలు లేని స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రభుత్వం అధికారికంగా ఈ సంస్మరణ సభను నిర్వహించడం గిరిజన సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.** తమ బిడ్డల త్యాగాలను స్మరించుకుంటూ, నివాళులర్పించేందుకు అడవి బిడ్డలు వేల సంఖ్యలో తరలిరావడంతో ఇంద్రవెల్లి స్మృతివనం మార్మోగిపోయింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీల సంప్రదాయ జెండాలు, వారి ఆచారబద్ధమైన పూజలతో అడవి తల్లి పులకించిపోగా, ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు సైతం పాల్గొని నివాళులర్పించడం ద్వారా అమరవీరులకు ప్రభుత్వం సముచిత గౌరవాన్ని కల్పించింది. త్యాగధనుల స్మృతిలో సాగిన ఈ కార్యక్రమం అడవి బిడ్డల ఆకాంక్షలకు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది.



అడవి బిడ్డల పోరాటం సదా స్ఫూర్తిదాయకం

సీఎం రేవంత్ రెడ్డి



11

# పులకరించిన అడవి తల్లి..


# సలాం కొట్టిన ఇంద్రవెల్లి



## కులరహిత, సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయం

- ఘనంగా బసవేశ్వర జయంతి
- నివాళులర్పించిన ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ అనూష






3

## అడవి బిడ్డలకు 'నగర దర్శనం'

- ఆదివాసీల విజ్ఞాన యాత్రను ప్రారంభించనున్న మంత్రి జూపల్లి
- 22న 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రాం'కు శ్రీకారం
- 650 మంది ఆదివాసీలకు చారిత్రక ప్రదేశాల సందర్శన..

## రూ.200 కోసం ప్రాణం తీశాడు

- రేషన్ కార్డు తాకట్టు పెట్టి డబ్బులు అడగగా లేదని రాడ్‌తో దాడి..
- షాపు ముందు బట్టలకు నిప్పుపెట్టి దాడి చేసిన నిందితుడు
- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కిరాణా వ్యాపారి శంకరయ్య మృతి
- చావుబతుకుల మధ్య భార్య ■ నిందితుడిపై కేసు నమోదు
- మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం ముత్యంపేటలో దారుణం..



11





8

## దాడులకు భయపడం

- చెన్నూర్ అభివృద్ధిపై ప్రశ్నిస్తూనే ఉంటాం
- మంత్రికి పోలీసులు ఊడిగం చేస్తున్నరు
- చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సుమన్..



## ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల
# నైపుణ్యాల మెరుగుపై ప్రత్యేక దృష్టి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' వారోత్సవాలు
- సారంగాపూర్ మండలం స్వర్ణలోని ఆశ్రమ పాఠశాలను సందర్శించి తనిఖీలు చేపట్టిన కలెక్టర్
- మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి
- వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశం
- విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్



**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల నైపుణ్యాలు పెరిగేలా విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా, సారంగాపూర్ మండలంలోని స్వర్ణ గ్రామంలో గల ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. స్టోర్ రూమ్ తనిఖీ చేశారు. ఫుడ్ కమిటీ లో సభ్యులుగా ఉన్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ, వారికి అందిస్తున్న భోజనం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాల ముడిసరుకుల గడువు వివరాలు పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆహార పదార్థాల గడువు తేదీ రిజిస్టర్లలో తప్పనిసరి నమోదు చేసి, ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటూ ఉండాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న విద్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారితో పాఠాలు చదివిపించారు. క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి విషయంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక"లో భాగంగా వసతి గృహాల్లో సంక్షేమ వారోత్సవాలు సమర్థవంతంగా చేపట్టాలని వివరించారు. అవసరమైన చిన్న చిన్న రిపేర్లకు సంబంధించిన పనులు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారురాలు సుల్తానా కు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నందున లబ్ధిదారు కుటుంబ సభ్యులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఇందిరమ్మ ఇంటిని కట్టించినందుకు ప్రభుత్వానికి లబ్ధిదారురాలు కృతజ్ఞతలు తెలిపారు. తన సొంత ఇంటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, డిటిడిఓ అంబాజీ, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత రావు, ఎంపీఓ అజీజ్ ఖాన్, గ్రామ సర్పంచ్ మల్లేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు



**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారి సంక్షేమ వసతి గృహాల్లో నిర్వహించే సంక్షేమ వారోత్సవాల్లో పాల్గొనాలని తెలిపారు. అనంతరం ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే-2026కు సంబంధించి వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు.





## 20 ఏళ్ల తర్వాత కలిసిన
# పూర్వ విద్యార్థుల సందడి

**రెబ్బెన, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
రెబ్బెన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా ఆ పాత జ్ఞాపకాలు గుర్తు చేస్తూ 2005-2006 ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వేడుక ఆదివారం సందడిగా సాగింది. దాదాపు రెండు దశాబ్దాల కిందట తాము చదివిన రెబ్బెన ప్రభుత్వ పాఠశాలలో స్టూడెంట్స్‌గా చేసిన చిలిపి, అల్లరి పనులు గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. మృతి చెందిన టీచర్లు, సిబ్బందిని గుర్తు చేసుకొని సంతాపం వ్యక్తం చేశారు. జీవితంలో వివిధ రంగాల్లో ఉద్యోగాల్లో స్థిరపడిన వాళ్ళు తమ అనుభవాలను పంచుకున్నారు. కోలాహలంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తోటి స్నేహితులు బ్యాచ్ మేట్స్ అభినందించారు. ఉపాధ్యాయ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించి గురుభక్తి చాటారు.

# హనుమాన్ ఆలయానికి విరాళం

**జన్నారం, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా అఖిల భారత్ విశ్వకర్మ సంఘమ్ అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ జన్నారం పంచాయతీ సుందరయ్య నగర్ కాలనిలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయం కోసం 5116 రూపాయలు విరాళం అందించారు కమిటీ సభ్యులు డాక్టర్ దేవి దాస్ కామెర కవిత సవాయి రామ్ జయ మంజుల గార్లకు ఇవ్వడం జసరిగినది అనంతరం కమిటీ సభ్యులు గంగాధర్‌ను సన్మానం ఘనంగా సన్మానించారు.



# రెండు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి



- అధికారులకు ముధోల్ ఎమ్మెల్యే అల్టిమేటం
- లోకేశ్వరం మండలంలో నెల రోజులుగా ధాన్యం రాశుల వద్దే పడిగాపులు కాస్తున్న రైతులు
- అధికారుల తీరుపై ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆగ్రహం
- రెండు రోజుల్లోగా కొనుగోళ్లు మొదలు కాకపోతే జాతీయ రహదారిపై ఆందోళన తప్పదని స్పష్టం

**ముథోల్ (లోకేశ్వరం), ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
లోకేశ్వరం మండలంలో వరి ధాన్యం చేతికి వచ్చి ఇప్పటికే నెల రోజులు గడిచాయి. వాతావరణంలో మార్పుల వల్ల ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు ధాన్యం రాశుల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోంది. రెండు రోజుల్లో కొనుగోళ్లు ప్రారంభించకపోతే జాతీయ రహదారిని రైతులతో కలిసి దిగ్బంధిస్తామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ జిల్లా పౌరసరఫరాల అధికారిని ఫోన్‌లో హెచ్చరించారు. సోమవారం లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్, కనకాపూర్, వాస్తాపూర్ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన తర్వాత 10 నుండి 15 రోజుల వరకు ధాన్యం తూకం వేయడం లేదని, ఎన్ని రోజుల్లో కొనుగోళ్లు చేపడతారో స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే జిల్లా పౌరసరఫరాల అధికారిని ఈ విషయమై ప్రశ్నించారు. రెండు లేదా మూడు రోజుల్లో కొనుగోళ్లు ప్రారంభించకపోతే రైతులతో కలిసి జాతీయ రహదారిపై ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అలాగే జిల్లాలోని అన్ని మండలాల కంటే ముందుగా రైతులు లోకేశ్వరం మండలంలో వరి కోతలు చేపడతారని, ఇప్పటికే కొనుగోలు కేంద్రాలు ధాన్యపు రాశులతో నిండిపోయాయని తెలిపారు. 15 రోజుల ముందుగానే కొనుగోళ్లు ప్రారంభిస్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, హమాలీల కొరత, ధాన్యం తరలింపుకు లారీల సమస్య ఉండదని ఆయన జిల్లా పౌరసరఫరాల అధికారికి సూచించారు. అబ్దుల్లాపూర్‌లో ఇప్పటికే కొనుగోలు కేంద్రంలో 150 మందికి పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించేందుకు సిద్ధంగా ఉంచారని తెలిపారు. వచ్చే వానాకాలం సీజన్‌లో ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఈ ప్రాంతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు దడిగే జయలలిత, సునీల్ కుమార్, దయానంద్, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి గిరిరాజ్, నాయకులు మెండే శ్రీధర్, మహేందర్ రెడ్డి, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా, వైద్య రంగాల్లో నాణ్యమైన సౌకర్యాలు కల్పించాలి







- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం
- విద్యార్థులందరికీ మెరుగైన వసతులు
- మంచిర్యాలలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్
- అదనపు గదుల నిర్మాణ పనుల పరిశీలన..

**మంచిర్యాల, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో రాజీవ్ నగర్ లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. వంటశాల, సామాగ్రి నిల్వ గదిని పరిశీలించి ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో అనుత్తీర్ణులైన విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల తీరును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆదర్శ పాఠశాలల వసతి గృహాన్ని సందర్శించి కొనసాగుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యాచరణలో సంక్షేమవారం పకడ్బందీగా చేపట్టాలి






**మంచిర్యాల, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి సంక్షేమవారం కార్యక్రమ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వారంలో భాగంగా సంక్షేమ వసతి గృహాలను వంటశాల, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్ సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. వంటశాలను పరిశీలించి విద్యార్థినులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి శుభ్రతతో పాటు పోషక విలువలు కలిగేలా ఆహారాన్ని సిద్ధం చేయాలని, పరిసరాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి పనుల పురోగతిపై జిల్లా విద్యాశాఖాధికారి, సహాయ ఇంజినీర్‌తో మాట్లాడి పనులను వేగవంతం చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. విద్యార్థినులతో మాట్లాడి చదువు, వసతి, ఆహారం వంటి అంశాలపై వివరాలు తెలుసుకుని ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ వారం ప్రత్యేక అధికారి, మండల విద్యాధికారి పద్మజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డలకు నగర దర్శనం




- ఆదివాసీల విజ్ఞాన యాత్రను ప్రారంభించనున్న మంత్రి జూపల్లి
- మంత్రి జూపల్లి హామీకి కార్యరూపం
- 22న ఉట్నూరులో 'ఆదివాసీ టూరిజం ఎక్సపోజర్ ప్రోగ్రాం'కు శ్రీకారం
- 650 మంది ఆదివాసీలకు హైదరాబాద్‌లోని పర్యాటక ప్రదేశాల సందర్శన
- తారామతి బరాదరిలో బస, ప్రత్యేక ఏసీ బస్సులతో సౌకర్యవంతమైన యాత్రకు పర్యాటక శాఖ ఏర్పాట్లు

**ఉట్నూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీ బిడ్డల అభ్యున్నతే లక్ష్యంగా, వారిలో విజ్ఞాన కాంతులు నింపాలన్న పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వినూత్న ఆలోచన ఆచరణలోకి రానుంది. గతంలో ఉట్నూరు మండలం కుమ్మరికుంటలో పర్యటించిన సందర్భంలో, అక్కడి ఆదివాసీలతో ముచ్చటించిన మంత్రి.. "మిమ్మల్ని హైదరాబాద్‌కు తీసుకెళ్లి, అక్కడి అభివృద్ధిని, చారిత్రక కట్టడాలను చూపిస్తాను" అని హామీ ఇచ్చారు. తన ఆలోచనల నుంచి పుట్టిన వినూత్న కార్యక్రమానికి 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' పేరుతో కార్యరూపం దాల్చనుంది. బుధవారం ఉదయం 6 గంటలకు ఉట్నూరు మండలం గొండుగూడలో జెండా ఊపి ఈ విజ్ఞాన యాత్రను మంత్రి జూపల్లి స్వయంగా లాంఛనంగా ప్రారంభించనున్నారు. కేవలం పర్యాటక ప్రదేశాలను చూడటమే కాకుండా, ఆదివాసీలు ప్రపంచ పోకడలను, ఆధునిక అభివృద్ధిని, చారిత్రక వారసత్వాన్ని దగ్గరగా గమనించాలన్నది మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన సంకల్పం. వారి ఆలోచనల నుంచి పుట్టిన ఈ ప్రత్యేక విజ్ఞాన యాత్రలో ఉట్నూరు ప్రాంతానికి చెందిన సుమారు 650 మంది ఆదివాసీలు పాల్గొంటున్నారు. ఆదివాసీల సంస్కృతికి - నగర నాగరికతకు మధ్య వారధిని నిర్మించాలన్న మంత్రి ఆకాంక్ష ఈ కార్యక్రమం ద్వారా నెరవేరనుంది.

**యాత్ర సాగనుందిలా..**

ఈ విజ్ఞాన యాత్రను మొత్తం మూడు విడతలుగా రూపకల్పన చేశారు. ఏప్రిల్ 22 నుంచి 26 వరకు సాగే ఈ పర్యటనలో ఒక్కో బ్యాచ్‌కు 200 నుండి 250 మంది చొప్పున మూడు బ్యాచ్‌లుగా హైదరాబాద్‌ను సందర్శిస్తారు. వీరి సౌకర్యార్థం మంత్రి ఆదేశాల మేరకు 5 ప్రత్యేక ఏసీ బస్సులను పర్యాటక శాఖ సిద్ధం చేసింది. హైదరాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం, చార్మినార్, గోల్కొండ కోట, తారామతి బరాదరి, లుంబినీ పార్క్, శిల్పారామం వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలను వీరు సందర్శించనున్నారు.

**అతిథి మర్యాదల్లో లోటు లేకుండా**

యాత్రకు వచ్చే అడవి బిడ్డలకు బస, భోజన వసతులలో ఎటువంటి లోటు రాకుండా చూడాలని మంత్రి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. చారిత్రక కట్టడం తారామతి బరాదరిలో వీరికి బస ఏర్పాటు చేయడంతో పాటు, ఆత్మీయ ఆతిథ్యం అందించేందుకు పర్యాటక శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మారుమూల అడవుల నుంచి వచ్చే ఆదివాసీలకు ఈ రెండు రోజుల పర్యటన ఒక మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోనుంది. పర్యాటక శాఖ, ఆదిలాబాద్ కలెక్టర్, ఐటీడీఏ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు.



## పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ల పాత్ర కీలకం

- బాధితులకు సత్వర న్యాయం అందించాలి
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- రిసెప్షనిస్టులతో ఎస్పీ ప్రత్యేక సమీక్షా సమావేశం
- స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవపూర్వకంగా వ్యవహరించాలని దిశానిర్దేశం
- ప్రతీ ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
- అన్ని రకాల విధుల్లోనూ మహిళా సిబ్బంది ఆదర్శంగా నిలవాలని స్పష్టం చేసిన ఎస్పీ

**ఆదిలాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం):**

పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, బాధితులకు సత్వర న్యాయం అందించేలా ప్రతి రిసెప్షనిస్ట్ బాధ్యతాయుతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న రిసెప్షనిస్టులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ సెంటర్లు ప్రజలకు మొదటి సంప్రదింపు కేంద్రాలని, ఇక్కడి సిబ్బంది పనితీరుపైనే పోలీసు శాఖ పట్ల ప్రజల్లో నమ్మకం ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే, ఆ వివరాలను స్టేషన్ ఇంచార్జ్ ద్వారా సంబంధిత 'విలేజ్ పోలీస్ ఆఫీసర్'కు అప్పగించి, విచారణను వేగవంతం చేయాలి. సంఘటనా స్థలంలో సాక్షుల వాంగ్మూలాలు, వారి సంతకాలతో కూడిన నివేదికలను రిసెప్షనిస్టులకు అందజేయాలి. ఒకవేళ రాజీ కుదిరితే, ఇరువర్గాల సంతకాలతో కూడిన పత్రాలను భద్రపరచాలి. విచారణ జరిపిన అధికారి తన రిపోర్టులో సంఘటనకు సంబంధించిన ఫోటోలను తప్పనిసరిగా జత చేయాలి. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, సెల్ ఫోన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను ప్రత్యేక రిజిస్టర్‌లో భద్రపరచాలి. ఇకపై ప్రతి ఫిర్యాదుపై బాధితుల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తామని, దీని ఆధారంగానే పోలీసుల పనితీరును అంచనా వేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డబ్ల్యూపీఎస్ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్, డిసిఆర్బి ఎస్సై ప్రవీణ్, రిసెప్షనిస్టులు, సిబ్బంది పాల్గొన్నారు.






# సమానత్వ స్ఫూర్తి ప్రదాతకు ఆదిలాబాద్‌లో ఘన నివాళి

- ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు
- బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ చిత్రు...
- 'అనుభవ మంటపం' ద్వారా ప్రజాస్వామ్య వేదికను, సమానత్వాన్ని చాటిచెప్పిన మహా సంస్కర్త బసవన్న
- మూఢనమ్మకాలను పారద్రోలి మానవత్వమే మతంగా జీవించిన గొప్ప మానవతావాది...
- ఆశయాల సాధనకు కట్టుబడి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడిన నేతలు
- ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ చిత్రు. మున్సిపల్ చైర్ పర్సన్ అనూష. కులరహిత, సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయంగా కృషి చేసిన మహా సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడని ప్రజా ప్రతినిధులు, అధికారులు కొనియాడారు. సోమవారం బసవేశ్వర జయంతిని పురస్కరించుకుని పట్టణం లోని భూక్తపూర్ కూడలి వద్ద బసవన్న విగ్రహానికి స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేతో పాటు జిల్లా ఉన్నతాధికారులు ఘనంగా నివాళులర్పించారు. తొలుత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. 12వ శతాబ్దంలోనే స్త్రీ, పురుష సమానత్వం కోసం బసవన్న గళం విప్పారని గుర్తు చేశారు. "కాయకమే కైలాసం" అనే సూత్రంతో శ్రమ గౌరవాన్ని చాటిచెప్పిన ఆయన బోధనలు నేటికీ ఆచరణీయమని పేర్కొన్నారు. ఆయన స్థాపించిన 'అనుభవ మంటపం' ప్రపంచంలోనే మొదటి ప్రజాస్వామ్య వేదిక అని కొనియాడారు.ఆశయ సాధనకు కృషి చేయాలి.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలి, మానవత్వమే మతంగా బసవేశ్వరుడు జీవించారని అన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, ప్రభుత్వ పరంగా బసవన్న ఆశయాల సాధనకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. బసవన్న చెప్పిన వచనాలు కేవలం సాహిత్యం మాత్రమే కాదని, అవి జీవన వేదాలని అభివర్ణించారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. బీసీ వెల్ఫేర్ అధికారి, డిసోనియా, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






# నా కూతురు చదువుకోవాలనే భయపెట్టా

**మందమర్రి, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
మందమర్రిలో ఆదివారం రోజు జరిగిన తండ్రి, కూతురుల సంఘటన సెన్సేషన్ అయ్యింది. కూతురును చెట్ల పొదల్లోకి తీసుకెళ్లడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ వీడియో ఒక్కసారిగా సోషల్ మీడియాలో, కొన్ని ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం అవడంతో ఒక్కసారిగా జిల్లా ప్రజలను విస్మయానికి గురి చేసింది. వీటి పై వివరణ కోసం మందమర్రి ప్రెస్ క్లబ్‌లో తండ్రి కామెరా ఆనంద్ వివరణ ఇచ్చారు. వివరాల్లోకి వెళ్తే చదువుకు దూరంగా ఉంటూ అల్లరి చేష్టలు చేస్తున్న తన కూతురు ఉన్నతంగా చదువుకుని, అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆలోచనతో అడవి ప్రాంతంలో పులులు, సింహాలు, జంతువులకు తన కూతురు రియాన్సిక భయపడుతుందన్న విషయాన్ని గుర్తించిన తండ్రి కామెరా ఆనంద్, ఆదివారం మందమర్రిలోని సీఐఎస్ఎఫ్ క్వార్టర్స్ వెనుకల పోచమ్మ తల్లి ఆలయం పక్కన ఉన్న చెట్లలోకి తీసుకెళ్లాడు. ఈ అడవిలో పులులు, సింహాలు, విషసర్పాలు ఉంటాయని, చదువుకోకపోతే ఇక్కడే వదిలేస్తానని బెదిరించానని తప్ప మరే విధంగానూ కాదని ఆయన మందమర్రి ప్రెస్ క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు తన కూతురు చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సదుద్దేశంతో సీఐఎస్ఎఫ్ క్వార్టర్స్ వెనుక గల చెట్లను చూపించి అడవి అంటే ఇదేనని, చదువుకోకుంటే ఇక్కడ వదిలేస్తానని బెదిరింపు కోసమే తీసుకువెళ్లానని తెలిపారు. తన కూతురు బుద్ధిగా చదువుకుంటానని చెప్పడంతో బండిమీద తీసుకువస్తున్న క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి వీడియో తీసి వాట్సాప్ లోని ఒక గ్రూపులో పోస్ట్ చేయడంతో తనపై అసభ్యకర పదజాలంతో దూషిస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై మందమర్రి ఎస్సై నరేష్ పోలీస్ స్టేషన్‌కు పిలిచి విచారణ చేపట్టి ఇందులో ఎలాంటి తప్పు జరగలేదని వదిలేశారని, మంచిర్యాల జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు కూడా తనను, తన కూతురు రియాన్సికను గంటసేపు విచారించి తండ్రి సంరక్షణలో క్షేమంగా ఉంటుందని సంతకం తీసుకొని పంపించారని చెప్పారు. సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారం ద్వారా సమాజంలో తమ కుటుంబం తలెత్తుకోలేకపోతుందని, తాను కనబడితే కొట్టడానికి కూడా జనాలు మీదికి వస్తున్నారని భయాన్ని వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారాలను పూర్తి వివరాలు సేకరించిన తర్వాతే పోస్టులు పెట్టాలని, ఈ తప్పుడు ప్రచారాలతో కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంటుందని వేడుకున్నారు. ఇందులో ఎలాంటి తప్పు లేదని నిర్ధారించారని ప్రజలందరూ గ్రహించాలని, తన కూతురు ఉన్నత స్థాయికి చేరుకునేందుకు ఈ పని చేశానని వెల్లడించారు.



### ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను
## త్వరితగతిన పూర్తి చేయాలి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ చిత్రు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ఓటరు మ్యాపింగ్‌పై అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ, ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్‌డిఓ స్రవంతి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగే విధంగా చూడండి

**బోథ్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజలు కొనుగోలు చేసి తగు న్యాయం జరిగే విధంగా చూడాలని బోథ్ శాసనసభ్యులు జాదవ్ అనిల్ కోరారు. ఈ సందర్భంగా. ఆయన మొక్కజొన్న రైతులకు సన్మానించారు పంట కొనుగోళ్లలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తూల శ్రీనివాస్ ఆత్మ చైర్మన్ రాజు యాదవ్ సహకార సంఘం మాజీ డైరెక్టర్ ఉమేష్ తో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త



**బోథ్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
సవేశ్వరుడు. 12వ శతాబ్దంలో గొప్ప సంఘసంస్కర్తగా పేరు పొందాలని ఆయన చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని బోత్ శాసనసభ్యులు జాదవ్ అనిల్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కౌట(బి )గ్రామంలో లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ప్రసంగించారు గత ప్రభుత్వ హయాంలో బసవేశ్వర జయంతిని అధికారికంగా నిర్వహించడంతోపాటు ట్యాంక్ బండ్ పైన విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. కుల వివక్షను పురుష స్త్రీల అసమానతలను రూపుమాపణంలో కృషి ఎంతగానో ఉందన్నారు. దేహమే దేవాలయం అన్న నినాదంతో సామాజిక సమానత్వ ము బోధించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓరుగంటి స్వామి, వెండి సోమేశ్వర్ ఉపసర్పంచ్ రమణారెడ్డి నాయకులు రాంరెడ్డి సాగర్ రెడ్డి కొంకటి గంగాధర్ వార్డు సభ్యులు గడ్డల శంకర్ వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు.



### ఉపాధి హామీ
## కూలీలకు స్వీట్ల పంపిణీ

**బోథ్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
మండలంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం బోథ్ ఎంపీడీవో రమేష్ ఎపిఓ జగదేరావులు గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. నాలుగు గంటల పాటు తప్పనిసరిగా పనిచేయాలని కూలీలకు సూచించారు. కొలతల ప్రకారం పని చేస్తే ఆశించిన స్థాయిలో డబ్బులు వస్తాయని వివరించారు. పని ప్రదేశంలో తాగునీటి వసతి తప్పకుండా కల్పించాలని మేట్లను కోరారు. ఫారం ఫండ్ పనుల వల్ల భూగర్భ జలాలను పెరుగుతాయని దీంతో భవిష్యత్తులో త్రాగు నీటి ఎద్దడి రాకుండా ఉంటుందన్నారు. కాగా ఉపాధి హామీ కూలీలను ప్రోత్సహించేందుకుగాను పని ప్రదేశంలోకి వెళ్లి స్వీట్లు పంపిణీ చేశారు.

# ఆర్టీసీ సమ్మె వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను కాపాడుకోవడం కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 22వ తేదీ మొదటి డ్యూటీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు టీజీఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటించింది. సోమవారం ఆసిఫాబాద్ డిపోలో జేఏసీ ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. కార్మికులందరూ స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొని ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు. ఇది కేవలం జీతాల కోసం చేసే సమ్మె కాదని, ప్రజల ఆస్తి అయిన ఆర్టీసీని ప్రైవేటీకరణ నుంచి కాపాడుకోవడం కోసం, వేలాది కార్మిక కుటుంబాల భవిష్యత్తు కోసం చేపట్టిన పోరాటమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించకపోతే 22వ తేదీ నుంచి ఒక్క బస్సు కూడా డిపో నుంచి బయటకు రాదని హెచ్చరించారు. సమ్మె వల్ల ప్రజలకు కలిగే అసౌకర్యానికి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం, వేతన సవరణ బకాయిలు చెల్లించడం, మహిళల ఉచిత బస్సు పథకం కింద బకాయిలు విడుదల చేయడం, కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయడం, ప్రైవేటీకరణ ఆపడం, యూనియన్ హక్కులను పునరుద్ధరించడం, ఖాళీలను భర్తీ చేయడం వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.



### పేకాట ఆడుతూ
## పట్టుబడ్డ ప్రభుత్వ ఉద్యోగులు
### ముగ్గురి అరెస్ట్ - ఉట్నూర్‌లో ఘటన

**ఉట్నూరు, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం):**
ఉట్నూరు మండలంలోని పులిమడుగు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులపై పోలీసులు దాడి చేయగా, వారిలో ముగ్గురు పట్టుబడ్డారు. ఈ ఘటనలో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఉండటం గమనార్హం. ఈ మేరకు ఉట్నూరు ఎస్సై గుంపుల విజయ్ సోమవారం వివరాలను వెల్లడించారు. పులిమడుగు గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు, వెంటనే అప్రమత్తమై ఆ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పోలీసులను చూడగానే నిందితులు పరుగులు తీయగా, పోలీసులు వెంబడించి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. పట్టుబడిన వారి వద్ద నుంచి రూ. 2,470 నగదుతో పాటు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. పరారైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. పోలీసుల అదుపులో ఉన్న నిందితులలో జాదవ్ శ్రీనివాస్ (46) - టీఎస్ ఎన్పీడీసీఎల్ ఉద్యోగి, సుంకే రాజేశ్వర్ (46), రాథోడ్ అజరు (35) ఉన్నారు. పరారీలో ఉన్న వారిలో రాథోడ్ ప్రకాశ్ (48) ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. మరొక పరారీ నిందితుడు రాథోడ్ రవీందర్ (46) అని పోలీసులు పేర్కొన్నారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై విజయ్ హెచ్చరించారు. పేకాట వంటి కార్యకలాపాల గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే 'డయల్ 100' ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది దత్తాత్రి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో (వార్డు నెంబర్ 13) రూ.5 లక్షల ఎంపీలాడ్స్ నిధుల ద్వారా కామన్ కమ్యూనిటీ షెడ్ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, స్థానిక కౌన్సిలర్ ధర్మాజీ గారి రమ్య ఈశ్వర్, పట్టణ కౌన్సిలర్లు సాధం అరవింద్, గంజి రాజు, శ్రీరామోజీ నరేష్, పట్టణ బీజేపీ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, బీజేపీ నాయకులు మెడిసెమ్మ రాజు, ఒడ్నాల రాజుతో పాటు పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





### కుల వివక్ష నిర్మూలనకై
## బసవేశ్వర చేసిన కృషి చిరస్మరణీయం
### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

**మంచిర్యాల, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
కుల వివక్ష నిర్మూలన కొరకు బసవేశ్వర చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బసవేశ్వర జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి హాజరై బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, శ్రామికుల గౌరవం, కుల వివక్ష నిర్మూలన, నైతిక విలువల ప్రోత్సాహం కోసం బసవేశ్వర చేసిన కృషి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. బసవేశ్వర అందించిన బోధనలు, వచనాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. బసవేశ్వర ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, బి.సి. సంఘాల ప్రతినిధులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 22న ధరిత్రి దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఈనెల 22వ తేదీన ధరిత్రీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య తో కలిసి ధరిత్రి దినోత్సవం సంబంధిత గూడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలు, కళాశాలలలో నిర్వహించనున్న దరిత్రి దినోత్సవం కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిజ్ఞాస సంచార ప్రయోగశాల, జిల్లా సైన్స్ కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఈ నెల 27 నుండి మే 8వ తేదీ వరకు నిర్వహించనున్న వేసవి శిబిరం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. జిల్లా సైన్స్ కేంద్రంలో ప్రతి రోజు ఉదయము 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరంలో విద్యార్థులకు సైన్స్ ప్రయోగాల పట్ల ఆసక్తి పెంపొందించేలా విషయ నిపుణులతో కృత్యాధార బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్ , ప్రణాళిక సమన్వయకర్త భరత్ కుమార్, నాణ్యత సమన్వయకర్త జంబోజు సత్తయ్య, జెండర్ అండ్ ఈక్విటీ సమన్వయకర్త విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ కార్యాలయ పర్యవేక్షకులు సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## నిషేధిత పత్తి విత్తనాలు స్వాధీనం

**రెబ్బెన, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
రెబ్బెన మండలంలోని నారాయణపూర్ గ్రామంలో నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. సోమవారం ఉదయం జరిగిన ఈ ఘటనపై మండల వ్యవసాయ శాఖ అధికారి డి. దిలీప్ కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నారాయణపూర్ గ్రామానికి చెందిన గోలెం సత్తయ్య వద్ద సుమారు 45 కిలోల విత్తనాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.1 లక్ష ఉంటుందని, ఇవి తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన విత్తనాలని తెలిపారు. ఈ విత్తనాలను సుదీర్ అనే వ్యక్తి వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి




**ఆసిఫాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ ఫోర్ట్ నైట్ కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను జాతీయ హరిత దళం రీజనల్ ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్, జిల్లా సమన్వయకర్త కటకం మధుకర్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు చేపట్టిన ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ ఫోర్ట్ నైట్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని తెలిపారు. భూమి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, నేల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, సేంద్రియ ఎరువుల వినియోగం వంటి చర్యలు పర్యావరణానికి దోహదపడతాయని తెలిపారు. నేల పరిరక్షణకు సంబంధించి ముఖ్య సందేశాలు, సేంద్రియ ఎరువుల వినియోగం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలను ప్రజలకు వివరించాలని, విద్యార్థులు, యువతలో పర్యావరణంపై చైతన్య పరచడమే లక్ష్యమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలకు సెల్ ఫోన్ల పంపిణీ

**లక్ష్మణచందా, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలకు ప్రభుత్వం మంజూరు చేసిన సెల్ ఫోన్లను నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్ పంపిణీ చేయడం వల్ల ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీకి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి వినూత్న. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ రూరల్ మండలం మేడిపల్లి గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఆదిలాబాద్ నుండి నిర్మల్ వస్తున్న జాదవ్ ప్రకాష్ అనే వ్యక్తి బైక్ ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మామడ మండలం గాయిద్‌పల్లి గ్రామానికి చెందిన ప్రకాష్ మృతిపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లింబాద్రి తెలిపారు. ఘటన ఆదివారం జరిగినట్లు సమాచారం.



## ఎన్యుమరేటర్లు అవగాహన కలిగి ఉండాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

ఎన్యుమరేటర్లు, సూపరువైజర్లు ఇళ్ల గణన ప్రక్రియలో భాగంగా ప్రతి ఆంశంపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ హరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన జనా గణన మొదటి విడత ఇళ్ల గణన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎన్యుమరేటర్లు, సూపర్‌వైపర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ జనాభ గణన 2027 లో భాగంగా మొదటి విడత మే 11 నుంచి జిల్లాలో ఇళ్ల గణన కార్యక్రమం చేపట్టడం జరుగుతుం దని ఇళ్ల గణన ప్రక్రియలో భాగంగా ఇంటి యాజ మాని నుంచి తీసుకొవాల్సిన వివరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ల గణన ప్రక్రియను చేపట్టాలన్నారు ఈ కార్యక్రమం లో ఎన్యూమరేటర్లు, సూపరువైజర్లు, ట్రైనర్లు పాల్గొన్నారు.

## నిషేధిత పత్తి విత్తనాలు స్వాధీనం

**రెబ్బెన, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

రెబ్బెన మండలంలోని నారాయణపూర్ గ్రామంలో నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. సోమవారం ఉదయం జరిగిన ఈ ఘటనపై మండల వ్యవసాయ శాఖ అధికారి డి. దిలీప్ కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నారాయణపూర్ గ్రామానికి చెందిన గోలెం సత్తయ్య వద్ద సుమారు 45 కిలోల విత్తనాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.1 లక్ష ఉంటుందని, ఇవి తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన విత్తనాలని తెలిపారు. విత్తనాలను సుదీర్ అనే వ్యక్తి వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై తెలిపారు.

# దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తు లను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అనంతరం అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. జైనూరు మండలం దబోలి గ్రామానికి చెందిన మారుబాయి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం



గోలేటి గ్రామానికి చెందిన పూజిత ఇందిరమ్మ ఇల్లు లిస్టు మూడులో ఉన్న తన పేరును లిస్టు ఒకటికి మార్చు చేయాలని దరఖాస్తు చేసుకుంది. లింగాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ కృష్ణ తనకు చెందిన లావుణి పట్టా భూమిలో వ్యవసాయం చేయుటకు బోర్‌వెల్, విద్యుత్తు సౌకర్యం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నాడు. వాంకిడి మండలం చౌపన్‌గూడ గ్రామానికి చెందిన ఆత్రం అన్నిగ తమ గ్రామంలో విద్యుత్తు సమస్యను పరిష్కరించాలని విన్నవించాడు. చింతలమానేపల్లి మండలం రణవెల్లి గ్రామానికి చెందిన సర్పంచ్, వార్డు సభ్యులు తమ గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలకు అదనపు తరగతులు మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు అర్జీదారుల నుంచి వచ్చిన దరఖాస్తులు పరిశీలించి ఎప్పటికప్పుడు పరిషరించాలని సూచించారు.

## ఓటర్ల జాబితా మ్యాపింగ్ వేగంగా పూర్తి చేయాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**




రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి, ఏప్రిల్ 20న (సోమవారం) ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని నిర్దేశించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఓటర్ల జాబితాను ఏ,బి,సి,డి కేటగిరీలుగా విభజించి మ్యాపింగ్ పూర్తి చేయాలని, బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో సెర్ప్ సిబ్బంది, పట్టణాల్లో మోప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలని సూచించారు.

## నిర్మల్‌లో కోతుల బెడదకు ఇక చెక్



- అడవిలోకి తరలింపు కార్యక్రమానికి శ్రీకారం
- పట్టణ ప్రజల విన్నపం మేరకు మున్సిపల్ శాఖ చర్యలు
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్
- ప్రత్యేక సిబ్బందితో కోతులను పట్టుకుని, సమీప అడవుల్లో వదిలిపెట్టే ప్రక్రియ ప్రారంభం

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం):**

నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో గత కొంతకాలంగా ప్రజలను బెంబేలెత్తిస్తున్న కోతుల బెడదకు ఇక తెరపడనుంది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్ అధికారులు కోతుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. సోమవారం పట్టణంలో ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్ చక్రవర్తి లాంఛనంగా ప్రారంభించారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో కోతులు విచ్చలవిడిగా తిరుగుతూ, ఇళ్లలోకి చొరబడి ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా మున్సిపల్ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేక సిబ్బందిని రంగంలోకి దించారు. ఈ ప్రత్యేక బృందం పట్టణంలోని వివిధ వార్డుల్లో తిరుగుతూ కోతులను చాకచక్యంగా పట్టుకోనుంది. పట్టుకున్న కోతులను ఎటువంటి హాని కలగకుండా, నగరానికి దూరంగా ఉన్న సమీప అటవీ ప్రాంతాల్లో సురక్షితంగా వదిలిపెడతారని అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియతో పట్టణ ప్రజలకు కోతుల ముప్పు నుండి విముక్తి కలుగుతుందని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దు



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

వేసవికాలం దృష్ట్యా మారుమూల గ్రామాల ప్రజలకు తాగు నీటికి ఇబ్బందులు లేకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని మిషన్ భగీరథ జిల్లా కార్యాలయం, పంచాయతీరాజ్ కార్యాలయాలను సోమవారం కలెక్టర్ తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అధికారులు, ఉద్యోగులు సమయపాలన పాటించి ప్రజలకు మేలైన సేవలు అందించా లన్నారు. వేసవికాలం దృష్ట్యా మారుమూల గ్రామాల ప్రజలకు మిషన్ భగీరథ నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైన నీటి సరఫరాలో జాప్యం జరిగితే వెంటనే ఇంజనీరింగ్ అధికారులు మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. నీటి సరఫరా కాని చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ఎండల తీవ్రత దృష్ట్యా బాటసారులు, ప్రజల ప్రయోజనార్థం చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ హరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ అసుపత్రి లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లా డుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు, రోగులకు చలివేంద్రం ద్వారా శుద్ధ జలాన్ని అందించి ప్రజల దాహార్తి తీర్చాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలో సంబంధిత అధికారులు చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెం డెంట్ ప్రవీణ్‌తో పాటు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ అభివృద్ధికి కృషి

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని అన్ని వార్డులో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించినట్లు నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ మున్సిపల్ చైర్ వైస్ చైర్మన్ తో కలిసి శ్రీనగర్ కాలనీలో రూ.5 లక్షల ఎంపీలాడ్స్ నిధుల ద్వారా కామన్ కమ్యూనిటీ షెడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్థలం కాలనీవాసులు సంఘ సమావేశాలు, చర్చలు నిర్వహించడానికి, చిన్న చిన్న శుభాకార్యాలు, ఉపాధి శిక్షణ నిర్వహణలాంటి వాటికి ఉపయోగ పడుతుందని, కాలానివాసులు ఈ షెడ్డును సద్వినియోగ పర్చుకుంటూ పరిశుభ్రతతో కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధర్మాజీ రమ్య, పట్టణ కౌన్సిలర్లు లక్కాకుల హరీష్, గంజి రాజు, ఎస్పీ రాజు, కత్తి నరేందర్, గోపు గోపి, రాఘవేంద్ర చారి, గుంజాల చైతన్య,శెనిగారపు నరేష్,పెండం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనలో గంగపుత్రులను చేర్చాలి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

కుల గణన జాబితాలో గంగపుత్ర సంఘం పేరు లేకపోవడం దారుణమని, వెంటనే చేర్చా లని కోరుతూ సోమవారం పట్టణ గంగపుత్ర సంఘం నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు వంగల చక్రపాణి, కార్యదర్శి దామెర విజయ్, మాజీ అధ్యక్షుడు పోతరాజులు మాట్లాడుతూ బీసీ ఏ జాబితాలో తమ సంఘం మొదటి సీరియల్ నెంబర్‌లో అధికారి కంగా ఉన్నప్పటికీ కుల గణనలో లేకపోవడం సరైంది కాదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉండే అగ్ని కుల క్షత్రియ అనే జాబితాలో గంగపుత్రులను చేర్చారని అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్, ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ సాయి కుమార్‌లు స్పందించి తమ సంఘాన్ని కుల గణన జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలన్నారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడతామన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ మనోజ్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానందం, మల్లేష్, రామస్వామి, యుగేందర్, రాములు, గోపాల్, వెంకటి, మల్లయ్య, రాజ్‌కుమార్, శంకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల**
**నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి అర్జీల స్వీకరణ**
**బాధితులకు భరోసా కల్పించేలా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం**
**ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసేందుకు నిరంతర కృషి**

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం):** ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్మల్ జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చొరవ చూపుతోంది. బాధితులకు భరోసా కల్పిస్తూ, వారి ఫిర్యాదులను నేరుగా స్వీకరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న 'గ్రీవెన్స్ డే' కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం కొనసాగింది. ఎస్పీ జానకి షర్మిల ప్రజల నుండి నేరుగా వినతి పత్రాలను స్వీకరించి, ఆయా సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మల్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ప్రజల ఫిర్యాదులను నేరుగా స్వీకరించి, వారికి భరోసా కల్పించే లక్ష్యంతో ప్రతి 'గ్రీవెన్స్ డే' నిర్వహిస్తున్నట్లు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలపై బాధితులు సమర్పించిన వినతి పత్రాలను పరిశీలించిన ఆమె, ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించకుండా, బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడమే మా ప్రధాన లక్ష్యం. బాధితులకు భరోసా కల్పించి, వారి సమస్యలను నిర్దీత సమయంలో పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరి సమస్యను గౌరవంగా స్వీకరించి, చట్టపరమైన పరిష్కారం చూపాలనేది తమ విధానమన్నారు.




## సాహితీవేత్త మధు
# భావల్కర్‌కు డాక్టరేట్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)** అదిలాబాద్ పట్టణానికి చెందిన కవి, సాహితీవేత్త మధు భవాల్కర్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అందించిన కవి, సాహితీవేత్యం, కథలు, పాటలు, షేర్ శాహిరి, బాబాసాహెబ్ అంబేద్కర్, బుద్ధుడు,పూలే లు సమాజానికి చేసిన సేవలను తన ప్రసంగాలు ఆయనకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిపెట్టాయి. ప్రజలను చైతన్యం చేయడం తోపాటు సుధీర్ఘ కాలంగా సమాజ సేవ చేసినందుకు ఆయన సేవలను గుర్తించిన లూసియానా అమెరికన్ యునివర్సిటీ పూణే గౌరవ డాక్టరేట్ అవార్డ్ ప్రకటించి ఈ నెల 19న మహారాష్ట్రలోని పూణే పట్టణంలో ఇంటర్నేషనల్ లూసియానా అమెరికన్ రీసెర్చ్ మధు భవాల్కర్‌కు డాక్టరేటు పట్టాను అందచేసింది. ఏకంగా గత 55 ఏళ్లుగా కవితలు రాయడం తోపాటు సాహిత్య సమ్మెళనం లో పాల్గొంటూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్,మరియు తతాగత్ ఆశయాల సాధనకు కృషి చేసారు. స్వయంగా తానే ఎన్నో సాహిత్య సమ్మేళనాలు నిర్వహించడం తోపాటు భవాల్కర్ కవితలు ప్రపంచంలోని 60 దేశలల్లో ప్రచురితం అవుతున్నాయి.అవి ప్రాచుర్యంలో కూడా ఆయనకు కీర్తిని తెచ్చిపెట్టాయి. దాంతోపాటు ఆయన రాసిన 10 గ్రంథాలు బాగా ప్రాచుర్యం చెందడం తో యునివర్సిటీ ఆయనను అవార్డ్ కు ఎంపిక చేసిందని,యునివర్సిటీ వర్గాలు తెలిపినట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కాయకల్ప నిపుణుల బృందం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కాయకల్ప ఎక్స్టర్నల్ అసెస్మెంట్ బృందం పరిశీలించింది. ఈ బృందం సభ్యులు ఆస్పత్రిలోనీ అన్ని విభాగాలను తనిఖీ చేశారు. వైద్య సేవలు, పరిసరాల శుభ్రత, వైద్య నాణ్యత సేవల ప్రమాణాలు తీరును ప్రత్యేకంగా పరిశీలించారు. రికార్డ్స్ మెయింటెనెన్స్ చూశారు. ప్రధానంగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల తీరును సూపర్డెంట్ జి.రవిని ఈ బృందం వాకబు చేసింది. ఆస్పత్రిలో ఉన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, అందిస్తున్న సేవలు, వసతులు, సమస్యలను కాయకల్ప నిపుణుల బృందానికి ఆస్పత్రి సూపర్డెంట్ జి రవి వివరించారు.



ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప నిపుణుల బృందంలో డాక్టర్ చంద్ర కృష్ణ, అభిషేక్ జిత్ ఉన్నారు. నర్సింగ్ ఆఫీసర్ ధరమ్ సింగ్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన్ స్థలాన్ని కాపాడండి

**బెల్లంపల్లి చైర్ పర్సన్ స్వాతికి దళిత సంఘాల ఐక్యవేదిక వినతి**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి అంబేద్కర్ ఫంక్షన్ హాల్ స్థలం ఆక్రమించి అక్రమంగా వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోనీ,తక్షణమే ఖాళీ చేయించాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ కు వినతి పత్రం అందజేశారు. అసంపూర్తిగా మధ్యలోనే ఆగి పోయిన అంబెద్కర్ ఫంక్షన్ హాల్ ను పూర్తి చేయాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దళితరత్న కుంభాల రాజేష్, ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య, పట్టణ కోశాధికారి గొడిసెల శ్రీహరి, గౌరవ సలహాదారులు కామెరదుర్గయ్య, ముఖ్య సలహాదారులు దాసరి భానయ్య, బొంకురి రామచందర్, పట్టణ ఉపాధ్యక్షులు సుంకిత సమ్మయ్య ఉన్నారు.





## పీవీటీజీ సర్వే ఎనుమరేటర్లకు
# పవర్ బ్యాంక్‌ల పంపిణీ

**ఉట్నూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా ఐటిడీఏ పరిధిలో పీవీటీజీల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న ఎనుమరేటర్లకు పవర్ బ్యాంక్‌లను ఐటిడీఏ పీవో యువరాజ్ మర్మాట్ పంపిణీ చేశారు. సర్వే సమయంలో ఎదురయ్యే బ్యాటరీ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఎస్‌వి ఎస్‌ఎస్ సంస్థ ఈ పవర్ బ్యాంక్‌లను అందించింది. ఐటిడీఏ ఏవో దామోదర్ స్వామి, సీనియర్ ప్రోగ్రాం అధికారి ప్రవిన్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్లు ఎనుమరేటర్లు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వ్యక్తి మృతి

**ఉట్నూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**



ఉట్నూర్ మండలం లక్కారం గ్రామ పంచాయతీ పరిధిలోని వేణునగర్ కు చెందిన జంగాలి స్వామి సోమవారం వడ దెబ్బ సోకి మరణించాడు. ఎండలు తీవ్రం కావడంతో ప్రజలు వడ దెబ్బతో అస్వస్థకు గురి అవుతున్నారు.

## పేదల వైద్యుడిగా సుపరిచితులైన
# డాక్టర్ బాస సిద్ధిరాములు కన్నుమూత

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం):**



నిర్మల్ జిల్లా కేంద్రంలో వైద్య రంగంలో విషాదం నెలకొంది. నిరంతరం పేదల పక్షాన నిలిచి, అంకితభావంతో వైద్య సేవలందించి 'పేదల వైద్యుడి'గా గుర్తింపు పొందిన సీనియర్ వైద్యులు, మాజీ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ బాస సిద్ధిరాములు (75) కన్నుమూశారు. నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్ నివాసి అయిన సిద్ధిరాములు, దశాబ్దాల పాటు నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారిగా సేవలందించారు. ప్రభుత్వ ఉద్యోగ విరమణ తర్వాత కూడా ఆయన పేదలకు అందుబాటులో ఉంటూ, నిస్వార్థంగా వైద్యం అందించారు. అందుకే ఆయనను పట్టణ ప్రజలు ఆత్మీయంగా 'పేదల డాక్టర్' అని పిలుచుకునేవారు. ఆయన మరణవార్త తెలుసుకున్న స్థానికులు, తోటి వైద్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డాక్టర్ సిద్ధిరాములు మరణం జిల్లా వైద్య రంగానికి తీరని లోటని పలువురు సంతాపం తెలిపారు. పలువురు ప్రముఖులు నివాళులర్పించారు.

# పాముకాటుతో క్రీడాభిమాని మృతి

- ఖానాపూర్‌లో తీవ్ర విషాదం
- నిద్రలో ఉండగా పాము కాటు వేయడంతో ప్రాణాలు కోల్పోయిన ఏనుగుల రాజేశ్వర్
- క్రీడలను ప్రోత్సహించడంలో యువతను ముందుంచడంలో రాజేశ్వర్ కృషి మరువలేనిది
- ఇటీవలే హైటెక్ సిటీ కాలనీలో షటిల్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం నిర్మాణం
- అకాల మరణంతో క్రీడాకారులు, పట్టణ ప్రజల దిగ్భ్రాంతి

**ఖానాపూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో విషాద ఘటన చోటుచేసుకుంది. క్రీడల పట్ల అపారమైన ఆసక్తిని కలిగి ఉండి, స్థానిక యువతను నిరంతరం ప్రోత్సహించే ఏనుగుల రాజేశ్వర్ (50) పాము కాటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పట్టణంలోని జెకె నగర్‌కు చెందిన ఏనుగుల రాజేశ్వర్ సోమవారం రాత్రి తన నివాసంలో నేలపై నిద్రిస్తుండగా, ఇంట్లోకి వచ్చిన విషపూరిత పాము అతడిని కాటు వేసింది. ఈ ఘటనలో పరిస్థితి విషమించి రాజేశ్వర్ తుదిశ్వాస విడిచారు. రాజేశ్వర్ మరణం ఆయన కుటుంబంలో తీరని శోకాన్ని మిగిల్చింది. ఆయనకు వృద్ధురాలైన తల్లి, భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. పట్టణంలో రాజేశ్వర్ అందరితోనూ ఎంతో కలివిడిగా ఉండేవారు. ఆరోగ్య స్పృహను పెంపొందించడంలోనూ, యువతను క్రీడల వైపు మళ్లించడంలోనూ ఆయన ఎంతో కృషి చేశారు. తనవంతుగా పట్టణంలో క్రీడా వాతావరణాన్ని మెరుగుపరిచేందుకు, ఇటీవల హైటెక్ సిటీ కాలనీలో షటిల్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియాన్ని కూడా నిర్మించారు. అనేకమంది యువ క్రీడాకారులకు ఆయన ఎంతో అండగా నిలిచారు. రాజేశ్వర్ అకాల మరణం పట్టణ ప్రజలను, క్రీడాభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన లేని లోటు పట్టణ క్రీడారంగానికి తీరనిదని ఆవేదన వ్యక్తం చేశారు.



# కాంగ్రెస్ దాడులకు భయపడం

- చెన్నూర్ అభివృద్ధిపై ప్రశ్నిస్తూనే ఉంటాం
- మంత్రికి పోలీసు యంత్రాంగం ఊడిగం చేస్తుంది
- ప్రగతిపై ప్రశ్నిస్తున్నందుకే అమాత్యుడికి కోపం
- బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సుమన్
- బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ గోపాల్‌కు పరామర్శ
- దాడికి చేసిన వారిని శిక్షించకుంటే కోర్టుకెళ్తాం..





**చెన్నూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
చెన్నూరు నియోజకవర్గం భీమారంలో కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడ్డ గోపాల్‌ను మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పరామర్శించారు. మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతన్ని సోమవారం కలిసి ఘటన గురించి ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడి గోపాల్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం బాల్క సుమన్ మాట్లాడుతూ.. మంత్రి వివేక్ అండదండలతోనే కాంగ్రెస్ నేతలు దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. చెన్నూరు నియోజకవర్గంలో అసలు పోలీసు వ్యవస్థ ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలను ప్రశ్నించడం తప్పా అని నిలదీశారు. బీఆర్ఎస్ నేతలపై పోలీసులు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. పోలీసుల తీరుపై కోర్టును ఆశ్రయిస్తామని.. వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతామని స్పష్టం చేశారు. బాధితుడు గోపాల్ తెలిపిన వివరాల ప్రకారం.. భీమారం గ్రామ పంచాయతీ నిధులను సర్పంచ్ ఉస్కమల్ల విజయలక్ష్మి కుటుంబ సభ్యులు, అనుచరుల వ్యక్తిగత ఖాతాల్లోకి మళ్లించారని ఆరోపిస్తూ గత వారం నుంచి సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని కూడా పోస్టులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో హైవే రోడ్డుపై గోపాల్‌ను అడ్డగించి గుంపులుగా చేరుకున్న కొంతమంది తీవ్రంగా దాడి చేశారు. పోలీసుల సమక్షంలోనే గోపాల్‌ను కొట్టారని స్థానికులు చెబుతున్నారు. అంతకుముందు ఓ వర్గానికి చెందిన ఆలయ నిర్మాణ కార్యక్రమం పేరుతో మందు, విందు ఏర్పాటు చేసి, అక్కడే గోపాల్‌పై దాడికి పథకం రచించినట్లు బాధితుడు ఆరోపించాడు. తనను హత్య చేసేందుకు ప్రయత్నించారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ఎస్సై రాజేందర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు ఉస్కమల్ల పున్నం చందు అనుచరులు, కాంగ్రెస్ నాయకుడు ఆవుల సురేష్ యాదవ్‌తో పాటు మొత్తం 8 మందిపై కేసు నమోదు చేసినట్లు రపోలీసులు తెలిపారు. గాయపడిన గోపాల్‌ను మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించగా, ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు. ఘటనపై మరింత విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.



## సీఆర్‌టీల ఉత్తర్వులపై హర్షం

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సీఆర్‌టీల కంటిన్యువేషన్ ఉత్తర్వులు జారీ కావడం పట్ల టీఎస్టీడబ్ల్యూ మరియు సీఆర్‌టీల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన సంయుక్త పత్రిక ప్రకటనలో సీఆర్‌టీలకు నెలల తరబడి వేతనాలు రాక ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. జిల్లాలో 460 పోస్టులు ఉండగా 426 మందికే ఉత్తర్వులు ఉండటంతో 34 మంది సీఆర్‌టీలకు తొమ్మిది నెలలుగా వేతనాలు అందలేదని పేర్కొన్నారు. ఈ సమస్యను గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు ఆర్.రమాదేవి దృష్టికి తీసుకెళ్లగా, టీఎస్టీడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షుడు గుగ్లోత్ రాములు నాయక్, ప్రధాన కార్యదర్శి జి. అశోక్ ఆధ్వర్యంలో అధికారులతో చర్చించి కంటిన్యువేషన్ ఉత్తర్వులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన డిప్యూటీ డైరెక్టర్ దిలీప్ కుమార్, ఆర్. రమాదేవి, ఎస్ఓలు జనార్దన్ రెడ్డి, రాజేందర్, రోషన్లకు సీఆర్‌టీల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఆర్‌టీల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమరల్లి శంకర్, ప్రధాన కార్యదర్శి జర్పుల విజేష్, టీఎస్టీడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్, ప్రధాన కార్యదర్శి మడావి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- బాధితులకు తక్షణ న్యాయం చేయాలి
- ఆదిలాబాద్ జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్
- నేరుగా 38 ఫిర్యాదుల స్వీకరణ..
- అధికారులకు ఎస్పీ తక్షణ ఆదేశాలు
- పోలీసుల పట్ల ప్రజల్లో నమ్మకం పెంచడమే లక్ష్యం



**ఆదిలాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం):**
ప్రజా సమస్యల పట్ల పోలీసులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, బాధితులకు తక్షణ న్యాయం అందించేలా పని చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ స్పష్టం చేశారు. పోలీసుల పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల రోజు'లో ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల నుంచి నేరుగా ఆయన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 38 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను విన్న వెంటనే, ఎస్పీ అఖిల్ మహాజన్ స్పందించారు. సంబంధిత అధికారులకు నేరుగా ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేస్తూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. బాధితుల పట్ల గౌరవపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను పరిష్కరించే వరకు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ రోజు స్వీకరించిన ఫిర్యాదులలో ఎక్కువగా కుటుంబ కలహాలు, భార్యాభర్తల మధ్య గొడవలు, పెండింగ్ కేసుల పురోగతి, భూతగాదాలు మరియు ఘర్షణలకు సంబంధించిన అంశాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించే క్రమంలో ఎస్పీ ప్రత్యేక చొరవ చూపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



**భీంపూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
మండలం అర్లి(టి) గ్రామపంచాయతీ పరిధిలోని మందపల్లికు చెందిన ఆత్రం మీనాక్షి (22) ఆదివారం రాత్రి విద్యుత్ షాక్‌తో మరణించింది. స్విచ్ బోర్డ్ ఆన్ చేసే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. భీంపూర్ ప్రణయ్ ఘటనా స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు. అనంతరం డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కి తరలించారు. మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నారు. గ్రామ సర్పంచ్ కామన్వార్ అశోక్ కుటుంబాన్ని పరామర్శించారు.



## కలెక్టరేట్‌లో బసవేశ్వర జయంతి వేడుకలు

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బసవేశ్వర చిత్రపటానికి అదనపు కలెక్టర్‌లు, అధికారులతో కలిసి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, నాటి కాలంలోనే సమాజంలో అసమానతలను తొలగించి, సమానత్వాన్ని సాధించేందుకు బసవేశ్వర మహారాజ్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, పలువురు సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్లు అందజేత

**జన్నారం, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ ఆదేశాలనుసారం మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన, అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం మంజూరు చేసిన సెల్ఫోన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ వైస్ చైర్మన్ పసివుల్లా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం సతీష్ ముజఫర్ అలీ ఖాన్ మేకల మాణిక్యం ఇసాక్ మోహన్ రెడ్డి మచ్చ శంకరయ్య మాజీ సర్పంచులు జక్కు భూమేష్ నందు నాయక్ మామిడిపల్లి ఇందయ్య దుమల రమేష్ రాగుల శంకర్ సుధీర్ ప్రవీణ్ ఎమ్మార్వో బక్కయ్య ఎంపీడీవో ఉమర్ షరీఫ్ సిడిపిఓ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## హన్మంత్‌పల్లిలో కొత్త గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ

- పదేళ్లుగా కిరాయి భవనాల్లోనే కార్యకలాపాలు సాగిస్తున్న గ్రామ పంచాయతీకి మోక్షం
- భవన నిర్మాణానికి ముందుకొచ్చిన ఉపసర్పంచ్ ఆది సుజాత భూమయ్య..
- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహకారంతో ఐటీడీఏ నుండి రూ. 20 లక్షల నిధులు మంజూరు



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
హన్మంత్‌పల్లి గ్రామంలో సోమవారం నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తైనా, స్వంత భవనం లేక కిరాయి ఇళ్లలోనే కార్యాలయం నిర్వహించాల్సి వచ్చేది. దీంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుత ఉపసర్పంచ్ ఆది సుజాత భూమయ్య భవన నిర్మాణం కోసం భూదానం చేయడంతో, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహకారంతో ఐటీడీఏ నిధుల ద్వారా రూ. 20 లక్షలు మంజూరు అయ్యాయి. దీంతో గ్రామస్థుల చిరకాల కోరిక నెరవేరింది. ఈ సందర్భంగా నాయకులు పూర్ణ చందర్ రావు మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తి చేసి భవనాన్ని ప్రారంభోత్సవం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శి, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పూరిపై విజయ్ ప్రశంసల జల్లు!

తన మార్క్ డైలాగులతో ఇండస్ట్రీలో స్టార్ దర్శకుల జాబితాలో స్థానం సొంతం చేసుకున్నారు దర్శకుడు పూరి జగన్నాథ్. ఆయన ఇండస్ట్రీకి వచ్చి నేటికి 26 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయ్ సేతుపతి ఆయనపై ప్రశంసలు కురిపించారు. ప్రస్తుతం వీరిద్దరి కాంబినేషన్‌లో 'స్లమ్ డాగ్' చిత్రం రూపొందుతోంది. ఈనేపథ్యంలో ఆయనతో తనకున్న అనుబంధాన్ని, ఆయన పనితీరును కొనియాడుతూ విజయ్ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఇది నెట్టింట వైరల్ అవుతుండగా పూరి జగన్నాథ్ అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. "మీదో అద్భుతమైన ప్రయాణం. సినీ రంగంలో 26 ఏళ్లు పూర్తిచేసుకోవడం కేవలం మైలురాయి మాత్రమే కాదు.. ధైర్యం, నమ్మకం, నిర్భయంతో మీరు నిర్మించుకున్న కోట. మీ దర్శకత్వంలో 'స్లమ్ డాగ్'లో నటించడం నాకు దక్కిన గౌరవం. నటులను నమ్మి, వారిని కంఫర్ట్ జోన్ నుంచి బయటకు తీసుకువచ్చి ప్రతిభను వెలికితీసే దర్శకుల కోసం నేను ఎప్పుడూ ఎదురుచూస్తుంటా. మీరు ఆ పనిని చాలా సునాయాసంగా చేస్తారు. మనందరికీ ఇదొక ప్రత్యేకమైన సినిమాగా నిలిచిపోతుందని నమ్ముతున్నాను. మీరు మరిన్ని విజయాలు అందుకోవాలని, ఇంకా ఎన్నో ఏళ్లపాటు మీ కథలతో మమ్మల్ని ఆకట్టుకోవాలని కోరుకుంటున్నాను" అని విజయ్ పోస్ట్ పెట్టారు.2000లో పవన్ కల్యాణ్ 'బద్రి' సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు పూరి జగన్నాథ్. ఆ తర్వాత 'అమ్మా.. నాన్న.. ఓ తమిళ అమ్మాయి', 'శివమణి', 'పోకిరి', 'దేశముదురు' లాంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు రూపొందించారు. ప్రస్తుతం విజయ్ సేతుపతితో కలిసి 'స్లమ్ డాగ్' తెరకెక్కిస్తున్నారు.



## హన్సిక వ్యాఖ్యలపై దుమారం

స్టార్ హీరోయిన్ హన్సిక మోత్వాని క్యాస్టింగ్ కౌచ్ అంశంపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. ఒక ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించిన అభిప్రాయాలు నెటిజన్లకు ఆగ్రహం తెప్పించడమే కాకుండా, ఆమెను అజ్ఞాని అని పిలిచేలా చేశాయి. అసలు ఏం జరిగిందంటే.. హన్సిక ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌లో ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అందులో హోస్ట్ ఆమెను చిత్ర పరిశ్రమలో ఉన్న కాస్టింగ్ కౌచ్ గురించి ప్రశ్నించారు. దీనికి హన్సిక స్పందిస్తూ.. "నిజంగా పని చేయాలనుకునే వారికి ఇలాంటివి ఎదురవ్వవు అని నేను భావిస్తాను. నా విషయంలో ఎప్పుడూ ఇలా జరగలేదు కాబట్టి నేను అలా నమ్ముతాను" అని అన్నారు. అంటే, తనకు ఆ చేదు అనుభవం ఎదురవ్వలేదు కాబట్టి, అసలు అలాంటి సమస్యే లేదన్నట్లుగా ఆమె మాట్లాడటం వివాదంలో చిక్కుకుంది. హోస్ట్ వెంటనే కలుగజేసుకుంటూ.. "మీకు ఎదురవ్వకపోయినంత మాత్రాన పరిశ్రమలో ఈ సమస్య లేదని కాదు కదా?" అని గుర్తు చేశారు.దానికి హన్సిక, "దీని గురించి నాకు తెలియదు కాబట్టి నేను కామెంట్ చేయలేను. అవును, దీన్ని మనం కాదనలేము కానీ నాకు దీనిపై అవగాహన లేదు" అని బదులిచ్చారు. హన్సిక చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు ఆమెపై విరుచుకుపడుతున్నారు. ఆమె చాలా స్వార్థంగా, పక్కవారి కష్టాలను గుర్తించలేని స్థితిలో బతుకుతోందని విమర్శిస్తున్నారు. ఒక నెటిజన్ స్పందిస్తూ.. నాకు డయాబెటిస్ లేదు కాబట్టి, అసలు లోకంలో డయాబెటిస్ అనే వ్యాధే లేదు అన్నట్లుగా ఆమె మాటలు ఉన్నాయి అని ఎద్దేవా చేశాడు. మరికొందరు ఆమెకు బయటి ప్రపంచం గురించి ఏమీ తెలియదు అని కామెంట్ చేస్తున్నారు. ముఖ్యంగా, పని చేయాలనుకునే వారికి ఇలాంటివి జరగవు అని ఆమె అనడం, ఇండస్ట్రీలో వేధింపులకు గురైన బాధితులను అవమానించడమేనని నెటిజన్లు మండిపడుతున్నారు. ఇలాంటి సున్నితమైన అంశాల గురించి మాట్లాడేటప్పుడు సెలబ్రిటీలు మరింత బాధ్యతగా ఉండాలని, తమకు ఎదురవ్వని సమస్య ప్రపంచంలోనే లేదని అనుకోవడం సరికాదని నెటిజన్లు హితవు పలుకుతున్నారు.



## స్టైలిష్ లుక్‌లో ఫరియా

నీలి రంగు అల్ట్రా స్టైలిష్ డ్రెస్‌లో ఫరియా మెరిసిపోతోంది. హాట్ అండ్ క్లాసీ లుక్స్‌తో ఆమె ఇచ్చిన పోజులు కుర్రకారును కట్టిపడేస్తున్నాయి. ముఖ్యంగా ఆమె హెయిర్ స్టైల్, కాన్ఫిడెంట్ బాడీ లాంగ్వేజ్ ఈ ఫోటోలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రస్తుతం ఈ పిక్స్ నెట్టింట వైరల్ అవుతుండటంతో, ఫ్యాన్స్ 'బ్లూ ఏంజిల్', 'అల్ట్రా మోడ్రన్ చిట్టి' అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు.జాతి రత్నాలు సినిమాతో ఓవర్‌నైట్ స్టార్‌డమ్ అందుకున్న ఈ బంజారాహిల్స్ బ్యూటీ, ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటోంది. రీసెంట్‌గా వచ్చిన సినిమాలు ఆశించిన స్థాయిలో సక్సెస్ కాకపోయినా, తనదైన నటనతో ఫరియా విమర్శకుల ప్రశంసలు పొందుతోంది. కేవలం సినిమాలే కాకుండా సోషల్ మీడియాలో తన డ్యాన్స్ వీడియోలు, ఫోటో షూట్లతో నిరంతరం అభిమానులకు టచ్‌లో ఉంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్ చూస్తుంటే త్వరలోనే ఫరియా ఏదైనా భారీ ప్రాజెక్టుతో ముందుకు రాబోతున్నట్లు కనిపిస్తోంది.

- అధికారిక స్మరణం.. అడవి బిడ్డల సంబురం..
- అడవి బిడ్డల అమరుల త్యాగలకు అంజలి..
- ఇంద్రవెల్లిలో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం..
- స్వేచ్ఛాయుత వాతావరణంలో అశ్రుతర్పణం..
- దశాబ్దాల తర్వాత అధికారింగా ఇంద్రవెల్లి అమరులకు నివాళులు
- సంప్రదాయ పూజలతో అమరులను స్మరించుకున్న ఆదివాసీలు
- అమరవీరుల కుటుంబాలకు భరోసా
- విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి
- స్మృతివనం అభివృద్ధికి రూ. 15 లక్షల కేటాయింపు
- గిరిజనులకు మెరుగైన వసతులు కల్పిస్తామన్న ప్రజాప్రతినిధులు..
- సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ, అటవీ శాఖలతో ప్రణాళిక
- 'జల్.. జంగల్.. జమీన్..' అంటూ హక్కుల కోసం అసువులు బాసిన అడవి బిడ్డల పోరాటం సదా స్ఫూర్తిదాయకం..
- కాళేశ్వరం నుంచి ప్రత్యేక సందేశం పంపిన సీఎం రేవంత్ రెడ్డి

■ ఇంద్రవెల్లి నుంచి ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**ఇంద్రవెల్లి చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం ఆవిష్కృతమైంది. సుదీర్ఘకాలపు నిరీక్షణ, గతానుభవాల చేదు జ్ఞాపకాలకు స్వస్తి పలుకుతూ, నాలుగున్నర దశాబ్దాల క్రితం హక్కుల కోసం, దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన అమరవీరుల స్మృతి చిహ్నం వద్ద సోమవారం అపూర్వ దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా, ఎలాంటి ఆంక్షలు లేని స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రభుత్వం అధికారికంగా ఈ సంస్మరణ సభను నిర్వహించడం గిరిజన సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.** తమ బిడ్డల త్యాగాలను స్మరించుకుంటూ, నివాళులర్పించేందుకు అడవి బిడ్డలు వేల సంఖ్యలో తరలిరావడంతో ఇంద్రవెల్లి స్మృతివనం మార్మోగిపోయింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీల సంప్రదాయ జెండాలు, వారి ఆచారబద్ధమైన పూజలతో అడవి తల్లి పులకించిపోగా, ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు సైతం పాల్గొని నివాళులర్పించడం ద్వారా అమరవీరులకు ప్రభుత్వం సముచిత గౌరవాన్ని కల్పించింది. త్యాగధనుల స్మృతిలో సాగిన ఈ కార్యక్రమం అడవి బిడ్డల ఆకాంక్షలకు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది.





**అడవి బిడ్డల పోరాటం సదా స్ఫూర్తిదాయకం**

సీఎం రేవంత్ రెడ్డి

# పులకరించిన అడవి తల్లి..

# సలాం కొట్టిన ఇంద్రవెల్లి



నాలుగున్నర దశాబ్దాల క్రితం 'జల్.. జంగల్.. జమీన్' నినాదంతో హక్కుల కోసం జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు ఇంద్రవెల్లి పోరుగడ్డ శ్రద్ధాంజలి ఘటించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎటువంటి పోలీసు ఆంక్షలు లేకుండా, అత్యంత స్వేచ్ఛాయుత వాతావరణంలో సోమవారం అమర వీరుల సంస్మరణ దినాన్ని అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆదివాసీ గిరిజన సమాజంలో కొత్త ఉత్తేజాన్ని, భావోద్వేగాలను నింపింది.

## సంప్రదాయ పద్ధతిలో నివాళి..

1981 ఏప్రిల్ 20న జరిగిన చారిత్రక సంఘటనలో ప్రాణాలర్పించిన ఆదివాసీ బిడ్డల స్మృతికి నివాళులర్పించేందుకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా గిరిజనులు తరలివచ్చారు. ముందుగా మండల కేంద్రంలోని గోండుగూడకు చెందిన గ్రామ పటేల్ మడావి ఇంద్రు నివాసం నుంచి ఆదివాసీల సంప్రదాయ వాయిద్యాల హోరు, డప్పుల మోతలతో భారీ ర్యాలీ ప్రారంభమైంది. ఆదివాసీల ఆరాధ్య దైవం ఇంద్రాదేవి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, వేలాది మంది గిరిజనులు, కుటుంబ సభ్యులు అమరవీరుల స్తూపం వద్దకు చేరుకున్నారు. అక్కడ తమ సంప్రదాయ జెండాలను ఎగురవేసి, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.

## అమరుల త్యాగాలకు ప్రభుత్వం గౌరవం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సభనుద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చరిత్రను తుడిచేయాలని చూసిన గత పాలకులు, ఈ పోరాటాన్ని అణిచివేసే ప్రయత్నం చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఇచ్చిన మాట ప్రకారం అమరుల సంస్మరణ దినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు, ఆదివాసీల ఆత్మగౌరవానికి మా ప్రభుత్వం ఇస్తున్న గౌరవం అని ఉద్ఘాటించారు. అదే విధంగా అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని ఇప్పటికే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించాం. వారి జీవితాల్లో వెలుగులు నింపే వరకు మా ప్రభుత్వం విశ్రమించదన్నారు. స్మృతివనం మనందరి ఆస్తి. దీన్ని మరింత పవిత్రంగా, సందర్శనీయంగా తీర్చిదిద్దేందుకు రూ.15లక్షలు కేటాయించాం. త్వరలోనే కాంపౌండ్ వాల్, సోలార్ కరెంటు, బోర్వెల్ సౌకర్యాలను పూర్తి చేస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య, తాగునీరు, త్రీ-ఫేజ్ విద్యుత్ సమస్యలు లేకుండా ఉండాలని మా సంకల్పమని దీని కోసం ఐటీడీఏ, అటవీ శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇకపై గిరిజన గూడాల్లో మౌలిక సదుపాయాల కొరత ఉండదని ఆయన హామీ ఇచ్చారు. అనాడు పిసిసి అధ్యక్షుడిగా దళిత, గిరిజన దండోరాతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చిన వెంటనే ప్రమాణస్వీకారం రోజున కోటి రూపాయలతో ఇంద్రవెల్లి అమరవీరుల స్మృతివన ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చారాని తెలిపారు. ఆదివాసులు భూమి , భక్తి విముక్తి కొరకు పోరాటం చేసి అమరులైన ఆదివాసీల కుటుంబాలకు పెద్దన్నాల అండగా నిలిచిన ఘనత ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఐటీడీఏ ద్వారా అమరవీరుల కుటుంబాలకు రుణాలు అందించాం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం, ఆర్థికంగా వారికి తోడుగా నిలిచాం అన్నారు. గిరిజనుల చిరకా ల స్వప్నం ఆర్వోఎఫ్ఆర్ పట్టాల ద్వారా భూహక్కులు కల్పిం చాం. ఇది కేవలం పట్టా కాగితం కాదు, ఆదివాసీల హక్కు. ఈ హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆత్రం భుజంగరావు రచించిన 'ఆ గాయానికి 44 ఏళ్లు' పుస్తకాన్ని ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు. ఈ పుస్తకం భావిత రాలకు పోరాట చరిత్రను తెలియజేస్తుందని కొనియాడారు.

## అధికారుల హామీ..

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. గిరిజన ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలపై అవగాహన పెంచుకోవాలని, ముఖ్యంగా ఆడపిల్లల విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ.. స్మృతివన అభివృద్ధి పనులను వచ్చే మూడు నెలల్లో పూర్తి చేస్తామని, గిరిజన గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ఇంజనీరింగ్ శాఖ ద్వారా బావులు, బోర్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు చదువుకు దూరమవ్వకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గ్రామ పటేళ్లపై ఉందని సూచించారు.

## గతానికి భిన్నంగా..

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ, గతంలో అమరులకు నివాళులర్పించేందుకు ఆదివాసీలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కానీ ఇప్పుడు ఎటువంటి ఆంక్షలు లేకుండా స్వేచ్ఛగా నివాళులర్పించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ నేతృత్వంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదివాసీ సంఘాల నాయకులు, సార్మేడీలు, పటేళ్లు మరియు భారీ సంఖ్యలో గిరిజన ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## నువ్వో..నేనో తేల్చుకుందాం..

- 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే
- ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తా
- జీవన్ రెడ్డి చరిత్ర అంతా తెలుసు
- నస్తుర్ పల్లి సభలో రేవంత్ రెడ్డి



కేసీఆర్ 2029లో నువ్వో...నేనో తేల్చుకుందామంటూ సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రతిపక్ష హోదా ఊడగొట్టకపోతే తన పేర్చుకుంటానని శపథం చేశారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ పాల్గొన్నారు. సభావేదిక పైనుంచి రెండో విడత రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన తొలి పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కు కనీసం ప్రతిపక్ష హోదా రాకుండా చేస్తామన్నారు. లేకపోతే తన పేరు మార్చుకుంటానన్నారు. అప్పుడు జీవన్ రెడ్డి ఏ పార్టీలో చేరుతారో చూస్తామన్నారు. కరీంనగర్ లో మాదిగ బిడ్డ అడ్లూరి లక్ష్మణ్ కు, బహుజన బిడ్డ పొన్నం ప్రభాకర్ కు మంత్రి పదవులు ఇస్తే జీవన్ రెడ్డి ఓర్వలేదన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో ముందుకు పోతున్నామన్నారు. తెలంగాణను పదేళ్ల పాటు పాలించి లూటీ చేసిన కేసీఆర్ ను ఉరితీసిన తప్పు లేదన్నారు. ప్రజాస్వామ్యం లేకుంటే అడవిలో చెట్టుకు ఉరి తీసేవారని అన్నారు. నిజాం పాలన ఉంటే కేసీఆర్ నుంచి మొత్తం కక్కించే వారన్నారు. కాళేశ్వరం లక్ష కోట్లతో కడితే కూలిపోయిందని విమర్శించారు. ప్రజాపాలన ఎందుకు పోవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ ను వైఎస్, డీఎస్ ఎలా అధికారంలోకి తెచ్చారో నేను మహేష్ కుమార్ గౌడ్ కలిసి అధికారంలోకి రెండవ సారి తీసుకువస్తామని కార్యకర్తల సాక్షిగా ప్రకటించారు. గతంలో టీడీపీ పదేళ్లు అధికారంలో ఉందన్నారు. వైఎస్ హయాంలో పదేళ్లు ప్రభుత్వం ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు పాలన కొనసాగిందన్నారు. కాంగ్రెస్ పాలన మొదలై రెండున్నర ఏళ్లే అయ్యిందన్నారు. మరో దఫా కాంగ్రెస్ కే అవకాశం ఉంటుందని ప్రకటించారు. ప్రజాపాలన పోవాలి పాపాల భైరవుడు రావాలని ఓ పెద్ద మనిషి అంటున్నారని, ఫామ్‌హౌజ్ లో పడుకొనే పాపాల భైరవుడు ఎందుకు రావాలని సీఎం ప్రశ్నించారు. లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ జెండా మోస్తే ఈ ప్రజాప్రభుత్వం వచ్చిందన్నారు. జీవన్ రెడ్డి చరిత్ర ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ నాకు తెలుసు అన్నారు. ఆయనకు 40 ఏళ్ల పాటు ఎన్నో పదవులను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. ఆయనకు 14 సార్లు కాంగ్రెస్ బీ-ఫామ్ ఇస్తే 6 సార్లు గెలిచారని అన్నారు. ఆయన ఓడిపోయినప్పటికీ ఎన్నోసార్లు పదవులు ఇచ్చి పార్టీ గౌరవించిందన్నారు. ఏడాది పాటు పదవి లేకపోతే కార్యకర్తల గుండెల మీద తన్ని వదిలి వెళ్లారని అన్నారు.

# ప్రాజెక్టును.. దోషులను.. వదలం

- 2023లోనే మేడిగడ్డ కుప్పకూలింది..
- వాళ్లు దాచిపెట్టినా ప్రకృతి భయటపెట్టింది..
- ఎన్ డీఎస్ఏ రిపోర్టును పట్టించుకోలే..
- కాళేశ్వరంతో లక్ష ఎకరాలకు కూడా నీళ్లివ్వలే..
- బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్
- కాళేశ్వరం ఆలయంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- నస్తురపల్లి నుంచి రెండో విడత రైతు బంధు రిలీజ్



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి) కాళేశ్వరం ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కేసీఆర్ హయాంలో భారీగా అవినీతికి పాల్పడ్డారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్ డీఎస్ఏ) చైర్మన్ అనిల్ జైన్‌తో కలిసి ఆయన మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు. క్షేత్రస్థాయిలో బ్యారేజీ పరిస్థితిని పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2009 లో అప్పటి సీఎం వైఎస్సార్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులను ప్రారంభించారని తెలిపారు. 38,500 కోట్లతో 16 లక్షల ఎకరాలకు, పరిశ్రమలకు, హైదరాబాద్ కు తాగునీటి సమస్య తీర్చేందుకు ప్రాజెక్టు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టును యథాతథంగా కొనసాగిస్తే లాభం ఉండదని కేసీఆర్ భావించారన్న సీఎం కేసీఆర్ వచ్చి పేరు మార్చి, అంచనాలు మార్చి అవినీతికి తెరతీశారని సీఎం విమర్శించారు. రూ.34 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.50 లక్షల కోట్లకు పెంచారని అన్నారు. తనకు రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయని భావించారని, ఆనాడు గవర్నర్ నరసింహన్‌ను మభ్యపెట్టి అబద్ధాలు చెప్పించారని తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీలో లోపాలు ఉన్నాయని 2020లోనే ఇంజినీర్లు చెప్పారని గుర్తు చేశారు. ఇంజినీర్ల లేఖలను సీఎం, ఎల్ అండ్ టీ సంస్థ పట్టించుకోలేదని ఆరోపించారు. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలిపోయిందని ఆరోపించారు. అన్ని దాచిపెట్టి ఎన్నికల్లో లబ్ధిపొందాలని ప్రయత్నించారని, కాని ప్రకృతి మరొకటి తలచి అది పూర్తిగా కుంగిపోవడంతో ప్రపంచానికి అసలు విషయం తెలిసిందన్నారు.

### అద్భుతమని ప్రచారం..

కాళేశ్వరం ప్రపంచంలోనే అద్భుతమని మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించుకున్నారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రాజెక్ట్ పేరుతో అవినీతికి తెరలేపారని దుయ్యబట్టారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల లోపాలపై ఎలా ముందుకెళ్లాలో ఒక స్పష్టత వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. సమస్యను అర్థం చేసుకోవడమే సగం పరిష్కారం ఉందని అన్నారు. ఇకనుంచి జరిగే ప్రతీ పనిలో ఎన్‌డీఎస్ఏ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని, ప్రతీ పనిలో ఎన్‌డీఎస్ఏ అనుమతి తీసుకుని పనిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

### ఆలస్యంగా సీబీఐ విచారణ

కాళేశ్వరంపై సీబీఐ విచారణ విషయంలో అడుగు ముందుకు పడుతోందన్న సీఎం సీబీఐ విచారణలో కదలిక వచ్చిందని తెలిసి హడావుడిగా హరీష్ రావు ఢిల్లీకి వెళ్లారని తెలిపారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణను అడ్డుకునేందుకే ఢిల్లీకి వెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారని, కేంద్రం కాళ్లు పట్టుకునేందుకు హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లారని విమర్శించారు. మూడు బ్యారేజీల్లో నీళ్లు నింపడం ప్రమాదకరమని ఎన్‌డీఎస్ఏ చెప్పిందని అన్నారు. ఘోర తప్పిదాలు జరిగాయని జస్టిస్ పీసీ ఘోష్ జ్యుడీషియల్ కమిషన్ కూడా చెప్పిందని, నివేదికపై అసెంబ్లీలో సుదీర్ఘమైన చర్చ చేసి కేసును సీబీఐ విచారణకు అప్పగించామని గుర్తు చేశారు. సీబీఐ విచారణకు అప్పగించి 9 నెలలు అవుతున్నా కేంద్రం నుంచి స్పందన లేదని, కేంద్రం ప్రభుత్వం కాళేశ్వరంపై ఇప్పటికీ సీబీఐ విచారణకు ఆదేశించలేదని, 2019 నుంచి ఈ ప్రాజెక్టు ద్వారా 162 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశామని తెలిపారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టును వృథాగా పోనీయలేమని, మరమ్మతులు పూర్తి చేసి ప్రాజెక్టును ఉపయోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.గతంలో కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల వల్లే మనకు నీరు అందుతోందని తెలిపారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లోనే చర్యలు తీసుకుంటామని కిషన్‌రెడ్డి అన్నారని, 9 నెలలు అవుతున్నా సీబీఐ ఎందుకు విచారణ చేపట్టలేదని ప్రశ్నించారు. న్యాయనిపుణులతో చర్చించేందుకు హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని, కోర్టులో తీర్పు రిజర్వ్ అయ్యాక లాయర్లతో చర్చించడానికి ఏముంటుంది? అని ప్రశ్నించారు.





### శాంపిల్స్ సేకరణ

మేడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్స్ 20, 21, 22 వద్ద బోర్ రిగ్స్ ద్వారా జియోటెక్నికల్, జియోఫిజికల్, జీపీఆర్, శాంపిల్స్ సేకరణ పనులను పరిశీలించారు. పునరుద్ధరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో 520 బోర్ రిగ్స్ ద్వారా శాంపిల్స్ సేకరించి సెంట్రల్ వాటర్ అండ్ రీసెర్చ్ స్టేషన్ కు పంపనున్నారు. అక్కడ ల్యాబ్‌లో పరీక్షల అనంతరం దెబ్బతిన్న బ్యారేజీకి సంబంధించి పూర్తి అవగాహన రానుంది.క్రోస్ బేస్ట్ జీపీఆర్ టెస్ట్‌కు సంబంధించి అధికారులు ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందానికి అధికారులు వివరించారు. ఈ పరీక్షల ద్వారా 20 నుంచి 30 మీటర్ల లోతు వరకు పియర్స్ వద్ద నేల స్వభావానికి సంబంధించి ఫలితాలను తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు. బ్యారేజీ వద్ద సీకెంట్ పైల్స్‌కు సంబంధించి సమాంతర క్రాస్‌హోల్ సీస్మిక్ టెస్ట్ వివరాలను తెలిపారు.



## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీ కృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములుతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం నార్వాయిపేట గ్రామానికి చెందిన కైరత్ పాషా తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమిని కొందరు అక్రమంగా మార్చి పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణాని కి చెందిన సాయిని శ్రీనివాస్ తనకు హాజీపూర్ మండలం దొనబండ గ్రామ శివారులో గల భూమి వివరాలను భూ భారతి పోర్టల్ లో నవీకరించి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మం డలం బోయపల్లి గ్రామానికి చెందిన ఎలిగేటి సాయికుమార్ తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమిని తమకు ఎలాంటి సమాచారం లేకుండా కొందరు విక్రయించారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం సాలిగాం గ్రామానికి చెందిన తాళ్లపల్లి నరేష్ తాను రిజిస్టర్ డాక్యుమెంట్ ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండల కేంద్రా నికి చెందిన గుండా రవీందర్ తల్లితండ్రుల పోషణ చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి అయినా తన కుమారుని నుండి ప్రతినెల నగదు ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కొత్త కిరణ్ మానసిక దివ్యాంగులు అయిన తమకు పెన్షన్ ఇప్పించాలని వేరువేరుగా కోరుతూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్యే

**బజార్‌హత్నూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

రైతులు పండించే ప్రతి పంటను ప్రభుత్వం మద్దతు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలను మండల కేంద్రలలో ఏర్పాటు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండల కేంద్రంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పీఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండిం చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**మామడ మండలంలో...**

రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని లబ్ధి పొందాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొన్కల్, పరిమండల్, కొరటికల్ గ్రామాల్లో సబ్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకొని 2400 రూపాయలు మద్దతు ధర పొందాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఏవో సంధ్య, పీఏసీఎస్ సీఈఓ రాజేందర్, నాయకులు రావుల రామ్ నాథ్, బాపురెడ్డి, రాజారెడ్డి, చిన్నారెడ్డి, రంజిత్, సూరి, రాజేశ్వర్, చంద్రకాంత్, సచిన్, రైతులు పాల్గొన్నారు.



## సామాజిక సేవకు
# అశోక్ మహుల్కర్‌కు డాక్టరేట్

**వాంకిడి, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

మూడు దశాబ్దాలుగా చేస్తున్న సామాజిక సేవకు గుర్తింపుగా ఆసిఫాబాద్ జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. మహారాష్ట్రలోని పూణేలో ఆదివారం నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ లూసియానా అమెరికన్ యూనివర్సిటీ ఈ బిరుదును ప్రదానం చేసింది. ఉస్మానియా వర్సిటీ నుంచి సోషియాలజీలో ఎం.ఫిల్ పూర్తి చేసిన ఆయన సామాజిక సేవలో ప్రవేశించారు. క్రీడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మారుమూల గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు ఐటీడీఏలో పని చేస్తూ గిరిజనుల అభివృద్ధికి కృషి చేశారు. కార్యక్రమంలో వర్సిటీ డైరెక్టర్ డాక్టర్ అన్ని కృష్ణ భరద్వాజ్, డాక్టర్ రమేష్ బినోనేకర్, మాజీ హైకోర్టు న్యాయమూర్తి శివదాస్, రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్ డాక్టర్ సుమిత్ర సేన్, డాక్టర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ ఉన్నత పాఠశాలను
# తనిఖీ చేసిన తహసీల్దార్

**సాత్నాల, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం సాత్నాల మండలం సైద్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల(బాలుర)ను వసతి గృహాన్ని స్థానిక తహశీల్దార్ జాదవ్ రామారావు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న వసతుల, భోజనం, గదులు తదితర వాటిని తనిఖీ చేశారు. కిచెన్ లో కలియతిరుగుతూ.. పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ పట్ల అశ్రద్ధ వహించవద్దని హెచ్చరించారు. విద్యార్థులతో మాట్లాడి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.



# కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**బజార్‌హత్నూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. చెక్కుల వేరిఫికేషన్ ప్రక్రియలో అధికారులు ఆలస్యం చేయకుండా చూడాలని సూచించారు. తన వద్దకు వచ్చిన ఫైళ్లపై అదే రోజున సంతకం చేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# రూ.200 అడిగితే నిరాకరించాడని కిరాతక దాడి

■ చికిత్స పొందుతూ కిరాణా వ్యాపారి మృతి ■ మంచిర్యాల జిల్లా దండేపల్లిలో దారుణం
■ రేషన్ కార్డు తాకట్టు పెట్టి డబ్బులు అడగగా లేదని చెప్పినందుకు ఇనుప రాడ్‌తో విచక్షణారహితంగా దాడి
■ షాపు ముందు బట్టలకు నిప్పుపెట్టి, అడ్డుకున్న దంపతులపై కసాయిగా దాడి చేసిన నిందితుడు
■ చావుబతుకుల మధ్య భార్య ■ తీవ్ర గాయాలతో కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భార్య కళావతి
■ నిందితుడిపై కేసు నమోదు■ మృతుని కుమార్తె ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపిన ఎస్సై తహసీనోద్దిన్





**దండేపల్లి, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం):**

ముత్యంపేట గ్రామంలో కిరాణా షాపు నిర్వహిస్తున్న బిల్ల శంకరయ్య (65) వద్దకు ఆదివారం రాత్రి అదే గ్రామానికి చెందిన సంచార జాతికి చెందిన తుర్పాటి కనకయ్య వచ్చాడు. రేషన్ కార్డు తాకట్టు పెట్టి 200 రూపాయలు అప్పు ఇవ్వాలని శంకరయ్యను కోరాడు. అయితే, తన వద్ద ప్రస్తుతం నగదు లేదని, షాపు నుండి వెళ్ళిపోవాలని శంకరయ్య సున్నితంగా తిరస్కరించాడు. దీనితో కోపోద్రిక్తుడైన కనకయ్య, శంకరయ్యను చంపేస్తానని బూతులు తిడుతూ తన దేరాకు వెళ్ళాడు. కొద్దిసేపటికే తిరిగి వచ్చిన నిందితుడు, పాత బట్టలను షాపు ముందు పడేసి నిప్పుపెట్టాడు. ఇంటిని కూడా తగులబెడతానని బెదిరించాడు. ఈ చర్యను అడ్డుకునేందుకు శంకరయ్యతో పాటు ఆయన భార్య కళావతి ప్రయత్నించారు. ఈ క్రమంలో కనకయ్య తన వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్‌తో దంపతులపై విచక్షణారహితంగా దాడి చేశాడు. వారిద్దరూ తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడిపోయారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ సోమవారం ఉదయం శంకరయ్య మృతి చెందగా, భార్య కళావతి పరిస్థితి విషమంగా ఉంది. మృతుని కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు ఎస్సై తహసీనోద్దిన్ తెలిపారు.

# సంక్షేమ హాస్టళ్లను పరిశీలించిన అధికారులు



**కుభీర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

కుభీర్ మండల కేంద్రమైన కుభీర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా గాంధీ, ఎస్సీ సంక్షేమ వసతి గృహాలతో పాటు డోడర్నా గిరిజన ఆశ్రమ పాఠశాలలను సోమవారం మండల ప్రత్యేక అధికారి శంకర్‌తో పాటు తహశీల్దార్ శివరాజ్, ఎంపీడీవో గంగసాగర్ రెడ్డి, ఎంఈవో విజయ్ కుమార్, ఎంపీవో భీమేష్ లు వేరు వేరుగా పరిశీలించారు. మండల ప్రత్యేక అధికారి  శంకర్ గిరిజన బాలికల పాఠశాలను పరిశీలించి మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వసతిగృహాలను తనిఖీ చేశామన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనము అదించాలిని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. పాఠశాలలో ఉన్న సమస్యలపై అరా తీశారు. కోతుల బేడాద ఎక్కువగా ఉందని గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రాథనోపాధయురాలు తిరుమల ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకువచ్చారు పాఠశాల పూనా ప్రారంభం నాటికీ పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శి జాదవ్ మాధవ్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కస్తూరిబా గాంధీ వాణి, తిరుమల, భూమేష్, సిబ్బంది తదితరులున్నారు.



# ఉట్నూర్ రూపురేఖలు మారుస్తా
## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా వివిధ పనులను చేపట్టడం జరుగుతోందని ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి విస్తరణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రోడ్డు విస్తరణ పనులు చేపట్టాం, అక్రమ నిర్మాణాలను తొలగించడంతో ప్రస్తుతం వ్యాపారస్తులకు ఇబ్బంది కలిగిన, అభివృద్ధితో ఉట్నూర్ పట్టణం రూపురేఖలు మారుతాయని, అభివృద్ధికి సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ అన్నారు. అలాగే ఆగ్నమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ రెసిస్టెన్స్ పోస్టర్స్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో  ఉట్నూర్ సర్పంచ్ జాదో అనిత, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన స్వాగతం

**జన్నారం, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలం నుండి విదేశీ విద్య అధ్యయనం కోసం ఫిన్లాండ్ వెళ్లిన ఉపాధ్యాయులు అక్కడ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న దాసరి రాజేష్‌ను కలిశారు. ఉపాధ్యాయులకు దాసరి రాజేష్ ఘన స్వాగతం పలికారు. పిన్ ల్యాండ్ విద్యా విధానంపై అధ్యయనం చేయడానికి కిష్టాపూర్ పాఠశాల ఉపాధ్యాయుడు దాముఖ కమలాకర్ అక్క పెల్లి గూడా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జాజల శ్రీనివాస్ గతవారం ఫిన్లాండ్ వెళ్ళిన విషయం విధితమే

# ఆటో చోరీ.. నిండుతుడి అరెస్ట్

**కుభీర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

కుభీర్ మండల కేంద్రానికి చెందిన పుప్పల దత్తత్రికి చెందిన ఆటో (టీస్ 16 యుఏ 2615)ను ఈనెల 17న తను ఉన్న కిరాయి ఇంటి ఆపాడు. అయితే గుర్తు తెలియని దుండగులు ఆటోను ఎత్తుకెళ్లారు. వెంటనే అప్రమత్తమైన బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సోమవారం డోదర్నా గ్రామ శివారులో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఆటోతో సహా నిందితుడిని పట్టుకున్నారు. అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. అయితే అపహరణకు గురైన ఆటో విలువ రూ.80వేలు ఉంటుందని తెలిపారు.














# అధికారిక స్మరణం..

ఇంద్రవెల్లి చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం ఆవిష్కృతమైంది. సుదీర్ఘకాలపు నిరీక్షణ, గతానుభవాల చేదు జ్ఞాపకాలకు స్వస్తి పలుకుతూ, నాలుగున్నర దశాబ్దాల క్రితం హక్కుల కోసం, దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన అమరవీరుల స్మృతి చిహ్నం వద్ద సోమవారం అపూర్వ దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా, ఎలాంటి ఆంక్షలు లేని స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రభుత్వం అధికారికంగా ఈ సంస్మరణ సభను నిర్వహించడం గిరిజన సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.











